GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 05-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేలా శిక్షణ కార్యక్రమాలు

నామినేషన్ల స్వీకరణకు మండలాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

స్థానిక సంస్థల ఎన్నికల కోసం నామినేషన్ స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాల పై మండల అధికారులతో వీసీ ద్వారా సమీక్షించిన అదనపు కలెక్టర్

3లో



## పెరుగుతున్న వీధి నేరాలు

రోజువారీ ఘటనలతో ప్రజల్లో భయాందోళన

చిన్నచిన్న గొడవలు పెద్దగా మారుతున్న వైనం

ఈ ఏడాది 20వేలకు పైగా ఫిర్యాదులు

మెజార్టీ కేసుల్లో పోలీసుల ప్రేక్షక పాత్ర!

2లో



## ముగిసిన దామన్న శకం

దామన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు.

దామన్న పార్థివ దేహానికి మంత్రులు ఘనంగా శ్రద్ధాంజలి

మంత్రులు, ఎమ్మెల్యేలు, అశేష ప్రజానిక మధ్య, అంత్యక్రియలు

2లో



## ఆర్థికలావాదేవీల కారణంగానే బాలిక హత్య

మాదన్నపేట మర్డర్ మిస్టరీని ఛేదించిన పోలీసులు

వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ శ్రీకాంత్

# మద్యానికి డబ్బులు ఇవ్వలేదని తల్లిని చంపిన తనయుడు

రంగారెడ్డి : మద్యానికి డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో ఓ కుమారుడు తన తల్లిని చంపేశాడు. ఈ ఘటన మంచాల మండ పరిధిలోని ఆరుట్ల గ్రామంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. ఆరుట్ల గ్రామానికి చెందిన సోమయ్య, ఎల్లమ్మ(48) దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎల్లమ్మ పెద్ద కుమారుడు శ్రీకాంత్(32) మద్యానికి బానిసగా మారాడు. అయితే మద్యానికి డబ్బులు ఇవ్వాలంటూ శుక్రవారం రాత్రి తల్లితో శ్రీకాంత్ గొడవపడ్డాడు. డబ్బులు ఇచ్చే ప్రసక్తే లేదని తల్లి తెగేసి చెప్పింది. దీంతో కోపంతో ఊగిపోయిన శ్రీకాంత్ ఇనుప రాడ్‌తో తల్లి తలపై బలంగా కొట్టాడు. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న మంచాల ఇన్‌స్పెక్టర్ ఏ మధు ఘటనాస్థలానికి చేరుకున్నాడు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# ఆర్థికలావాదేవీల కారణంగానే బాలిక హత్య

మాదన్నపేట, అక్టోబర్ 4: ఆర్థిక లావాదేవీల వివాదాల నేపథ్యంలో మేనమామ, మేనత్త కలిసి అభంశుభం తెలియని ఓ చిన్నారిని హత్య చేసిన సంఘటన మాదన్నపేట పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. అడిషనల్ డీసీపీ కె.శ్రీకాంత్ శనివారం కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నిందితుడు ఎ-1 సమీ అలీ(36), నిందితురాలు ఎ-2 యాస్మిన్ బేగం (26) మైనర్ బాలికకు మామ, అత్త అవుతారు. బాలిక తండ్రి వారిద్దరితో ఆర్థిక వివాదాలను కలిగి ఉన్నాడు. కాగా నిందితుడికి 3 సంవత్సరాల కూతురు ఉండేది.. ఆమె గత నవంబర్ నెలలో అనారోగ్యంతో మరణించింది. అయితే తన కూతురు బాలిక తల్లిదండ్రుల మాయజాలం కారణంగానే మృతి చెందిందని నిందితుడు అనుమానంతో ఉన్నాడు. డబ్బుల విషయంలో బాలిక తల్లితండ్రులు క్రమం తప్పకుండా నిందితుడి ఇంటికి వెళ్లేవారు. పిల్లలతో తరుచుగా ఇంటికి రావడం డబ్బులు అడగడం విసుగు చెంది బాలిక తల్లిదండ్రుల పై పగ పెంచుకున్నాడు. ఈ క్రమంలో గతనెల 30న ఎప్పటిలా తన పిల్లలను తీసుకొని నిందితుడి ఇంటికి వచ్చాడు. పని ఉందని బాలికను మామఅత్త వద్ద వదిలి బయటకు వెళ్లాడు. ఆదే అదనుగా భావించి నిందితులిద్దరూ బాలికను తాడుతో కట్టి ఫస్ట్ ఫ్లోర్‌లోని ట్యాంకులో పడేశారు. బాలిక తల్లితండ్రుల ఫిర్యాదుతో.. క్లూస్ టీం సహాయంతో మామ, అత్తనే ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. నిందితులను అరెస్ట్ చేసినట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు. నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని అడిషనల్ డీసీపీ హెచ్చరించారు. పిల్లలను ఎవరి వైద్దైనా వదిలే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సీఐ ఆంజనేయులు, డీఐ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# పెరుగుతున్న వీధి నేరాలు

హైదరాబాద్ నగరంలో వీధి నేరాలు పెరిగిపోతున్నాయి. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం మరింత ఎక్కువగా నేరాలు పెరిగినట్లు పోలీసుల రికార్డులు చెబుతున్నాయి. ఇందులోనూ పెట్టీకేసులే ఎక్కువని, స్ట్రీట్‌ఫైట్స్, గొడవలు, భయభ్రాంతులకు గురిచేయడం వంటివాటితో వీధినేరాల సంఖ్య పెరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. సిటీలో పెరుగుతున్న వీధినేరాలపై పోలీసు అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటి ప్రభావం మొత్తం పోలీసింగ్‌పైనే పడుతుండటంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. చిన్నచిన్న గొడవలు, కొట్లాటలు, దారినపోయేవారిని ఆకతాయిలు వెంబడించడం, అర్ధరాత్రి వీధుల్లో చేరి అల్లరిచేయడం, శబ్దాలు చేస్తూ రేసింగ్‌లు నిర్వహించడం వంటివి ఇప్పుడు చాలాచోట్ల సాధారణమయ్యాయి. కొన్నిసార్లు ఆకతాయిలు దాడులకూ తెగపడుతున్నారు. కళ్లముందు జరుగుతున్న ఈ నేరాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ సంవత్సరం ఈ తరహా ఫిర్యాదులు సుమారు 20వేలకు పైగానే ఉన్నట్లుగా పోలీసులు చెబుతున్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేను అడ్డుకోవడం, కూకట్‌పల్లి వద్ద గంజాయిమత్తులో ఉన్న యువకుడు ఓ కారుపైకి ఎక్కి అందులో ఉన్నవారిని భయభ్రాంతులకు గురిచేయడం వంటివి ప్రస్తుతం నగరంలో దిగజారుతున్న పరిస్థితులకు అద్దం పడుతోంది. అటు సోషల్‌మీడియాలో, ఇటు బయట వీటికి సంబంధించి పెద్ద ఎత్తున తమ ఏరియాల్లో జరుగుతున్న గ్యాంగ్‌వార్లు, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలపై ఎన్ని ఫిర్యాదులు చేసినా పోలీసుల నుంచి పెద్దగా స్పందన లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్ మాదన్నపేటలో నాలుగురోజుల క్రితం ఓ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు ఓ వృద్ధురాలిపై పాశవికంగా దాడి చేశారు. కుక్కను తీసుకొచ్చి తమ ఇంటిముందు మలవిసర్జన చేయించడమేంటని ప్రశ్నించిన వృద్ధురాలిపై ఆమె కుటుంబ సభ్యులు దాడి చేయించారు. దాడికి సంబంధించిన దృశ్యాలు వైరల్ అవడంతో సిటీలో ఇది చర్చనీయాంశమయ్యాయి. హైదరాబాద్ పాతబస్తీ హుస్సేనిఆలం పిఎస్ పరిధిలో యువకులు రెచ్చిపోయారు. ఓ విషయంలో రెండుగ్రూపులుగా విడిపోయి గొడవకుదిగారు. ఒకరినొకరు పిడిగుద్దులు గుద్దుకున్నారు. ఈ ఘటనలో కొందరికి గాయాలుకూడా అయ్యాయి. దాడి దృశ్యాలు సమీప సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో పాటు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయినా పోలీసులు మాత్రం ఎవరికివారు తమ పరిధి కాదంటూ చేతులెత్తేశారు. గతనెల నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో ఒకవ్యకిపై మరొకరు తల్వార్‌తో దాడిచేయగా మొదటి వ్యక్తికి తీవ్రగాయమైంది.

# ముగిసిన దామన్న శకం

**తుంగతుర్తి :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజా నాయకునిగా రాణించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి(73) నివాసములో ఆయన భౌతిక కాయాన్ని ఏర్పాటు చేయగా, కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి చూస్తూ ఏడుస్తూ కన్నీటి పర్వంతమయ్యారు. ఆయన భౌతికకాయంపై మంత్రులు ఎమ్మెల్యేలు, అధికారులు, అభిమానులు పెద్ద ఎత్తున శ్రద్ధాంజలి ఘటించారు.ఠ1952 సంవత్సరములలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మించి, విద్యాభ్యాసం నిర్వహించారు. 1969 సంవత్సరంలోనే రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఎదిగి, అంచలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో రాణించారు. 1986 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా తుంగతుర్తిలో కమ్యూనిస్టు పార్టీపై ఎమ్మెల్యేగా నిలిచి, కమ్యూనిస్టులతో పోరాడి గెలిచారు. మొత్తం 5 పర్యాయాలు, ఎమ్మెల్యేగా, 2 మార్లు క్యాబినెట్ మంత్రివర్గంలో స్థానం సంపాదించి, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లో వేల కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత దామోదర్ రెడ్డికి దక్కింది. గడిచిన 40 సంవత్సరాలుగా ఎంతోమంది కార్యకర్తలు రాజకీయ నాయకులుగా తీర్చిన ఘనత ఆయనదే అని వారు కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక సీనియర్ నాయకుడిని కోల్పోవడం బాధాకర విషయం అని అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి, అక్టోబర్ 1 హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో శక్తి వంచన లేకుండా కృషి చేసిన నాయకునిగా పేర్కొనవచ్చు అని పలువురు అభివర్ణించారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గాల ప్రజల సందర్శన కోసం3 వ రోజు, సూర్యాపేటలో 4 న తుంగతుర్తిలో అశేష ప్రజానిక మధ్య, తన వ్యవసాయ క్షేత్రంలో, అధికార లాంచనాలతో అంత్యక్రియలు ఏర్పాటు చేశారు. దీనితో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామన్న అమరహై.. జై కాంగ్రెస్, టైగర్ దామన్న నినాదాలతో మారుమోగింది. దామన్న శకం ముగిసిందని నియోజకవర్గ కార్యకర్తలు ఆవేదనకు గురయ్యారు. సూర్యాపేట ఎస్పీ నరసింహ, పర్యవేక్షణలో, డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో తుంగతుర్తిలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతరావు, ఎమ్మెల్యేలు మందుల సామేలు, వేముల వీరేశం, యశస్విని రెడ్డి, రవీందర్ నాయక్, రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ సత్యం, కోటిరెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టి పి సి సి ఉపాధ్యక్షులు బోయినపల్లి రేఖ, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, టీ పీసీసీ నాయకులు గుడిపాటి నరసయ్య, అనపర్తి జ్ఞాన సుందర్, ప్రముఖ పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు, నియోజకవర్గ నాయకులు ,మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# ఎంపిటిసి టికెట్ ఏదునూరి వీరన్నకు ఇవ్వాలని తాటికొండ రాజయ్యను కోరిన గోపి రజక

**స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులు పోటీ చేయాలన్న ముత్యాల నర్సింగరావు**

**ఘనపూర్, అక్టోబర్ 04(క్రైమ్ మిర్రర్):** రజక కులస్తులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని ముఖ్యంగా రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు ఆకాంక్షించారు. రాజకీయమే అంతిమ లక్ష్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులు పోటీ చేయాలని జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ని స్టేషన్ ఘనపూర్ తన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్థానిక సంస్థల ఎన్నికల్లో లింగాల ఘనపూర్ మండలం నుంచి టీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు , తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న కి లింగాల ఘనపూర్ నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి టికెట్ ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. బీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నేరెళ్ళ



విజయ్ కుమార్,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి , నేషనల్ హ్యూమన్ రైట్స్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బండి సదానందం, జిల్లా నాయకులు మంతెన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి శనివారం సాయంత్రం స్థానిక సంస్థల ఎన్నికల కోసం నామినేషన్ స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్, టీమ్ ల ఏర్పాటు, తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణకు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓలకు అందించాలని, ప్రతి మండలంలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ అధికారులకు శిక్షణ అందించాల్సి ఉంటుందని, మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 6 న మొదటి దశ ర్యాండమైజేషన్ తర్వాత డ్యూటీ అలాట్ చేయనున్నట్లు అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్ క్రింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండప్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ, ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్థితో పాటు ముగ్గురికి మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు, ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, అదనపు డిఆర్డిఓ జయశ్రీ, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో శాశ్వత సింహాసనం వేసుకున్న మహానేత పట్లోళ్ల ఇంద్రారెడ్డి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ చరిత్రలో ఎప్పటికి చెరగని అక్షరాల్లో రాసిన గర్వగాథ ఇంద్రన్న ప్రజల గుండెల్లో శాశ్వత సింహాసనం అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు. రాజేంద్రనగర్ మున్సిపల్‌లోని డైరీ ఫామ్ వద్ద స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి 71వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డితో కలిసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చనజయప్రకాష్, సీనియర్ నాయకులు సుభాష్‌రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు ధర్మారెడ్డి, సులేమాన్‌నగర్ డివిజన్ అధ్యక్షులు జహీర్‌ఖాన్, శాస్త్రీపురం డివిజన్ అధ్యక్షులు ముక్రమ్‌ఖాన్, రమేష్‌ముదిరాజ్, నోముల రాముయాదవ్,యూత్ అధ్యక్షుడు అక్కెం రఘుయాదవ్, చిత్తారీ, లక్ష్మీరాజ్, జీవన్‌దాస్, రాజేష్‌యాదవ్, గుమ్మడికుమార్, సరికొండ దుర్గేష్ , భూదేవి , సరిత మహేష్ , అరుణ రెడ్డి , ఈర్లపల్లి ప్రవీణ్ , చిరంజీవి , మేసి రెడ్డి , ఏడ్లకడి సూర్యం , పోతరాజు మల్లేష్ , రాములు , సింహాద్రి , జె.సునీల్ , బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..







# ఖమ్మం జిల్లా నుండి స్థానికఎన్నికల్లో ఆప్ పార్టీ తరుపున విశేషస్పందన.

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి)::** ఖమ్మం జిల్లా లో స్థానిక ఎన్నికల్లో పోటీకి ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధం గా ఉంది అని ఆసక్తి ఉన్నవారు సంప్రదించాలి అని సోషల్ మీడియా ద్వారా తెలపటం తో సామాజిక కార్యకర్తలు, నీతి, నిజాయితీ గా పనిచేయాలి సమాజం లో మార్పు కోసం పోరాడే వారి నుండీ స్పందన వస్తుంది అని అన్ని %ఎజ్ౕ, ఒజ్ౕ% ల్లో పోటీ లో నిలిచే అవకాశం ఉంది ఖమ్మం జిల్లా నుండి ఇప్పటికీ సుమారు 130 అభ్యర్థులు సిద్ధం అవుతున్నారు. సంఖ్యా ఇంకాపెరిగే అవకాశం ఉంది ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీనివాస్ అభ్యర్థుల వివరాలు పరిశీలన చేసి రాష్ట్ర కమిటీ కి పంపటం జరుగుతుంది. పార్టీ తరుపున మరొక సారి ఆహ్వానం పోటీ చేయదలచిన అభ్యర్థులు సంప్రదించగలరు9441865514 ఖమ్మం పార్టీ కార్యాలయం, 9492104626. 8919 108702., ఖమ్మం జిల్లా లోఆమ్ ఆద్మీ పార్టీ బోణి చేస్తుంది.

# మణికొండ వీఆర్4సహయోగ్ ఆధ్వర్యంలో అలయి బలయ్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక విజయదశమి పండుగ అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మణికొండలో విఆర్4సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం అల్కాపూర్ టౌన్‌షిప్ మహాత్మాగాంధీ పార్కులో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత దేశ అంతర్భాగం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగనర సంస్కృతి ఉట్టిపడేలా కుల, మత, వర్గా, రాజకీయలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వంగా కలిసిమెలిసి జరుపుకునే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విజయ దశమి ఉత్సావల తదనంతరం అలయ్ బలయ్ జరుపుకోవడం ఆనవాయితీగా కాగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మి పూజానంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మాయా జాల ప్రదర్శన, ధ్వన్యనుకరణ, కోలాటం ఆటపాటలతో అతి ఉత్సాహ్యంతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు, నాయకులు, గుట్ట మీద నరేందర్, బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి, మాల్యాద్రి నాయుడు, సుమనలిని, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కి నివాళులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన డీసీసీ ఉపాధ్యక్షులు జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కందిమల్ల శిష్పాల్ రెడ్డి మరియు పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి రామన్నపేట కాంగ్రెస్ నాయకుడు నాగరాజు మరియు నాయకులు ఎర్రుల వెంకటేష్ నూతి తిర్మలేష్ పాల్గొన్నారు

## మతిస్థిమితం లేని వృద్ధుడి అదృశ్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మతిస్థిమితం సరిగా లేని 75 సంవత్సరాల వృద్ధుడు ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమైన ఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ జిల్లా రాచర్ల గ్రామానికి చెందిన నందిపేట వెంకటయ్య (75) తన కొడుకు మల్లేష్ తో అల్మాస్గూడ వినాయక హిల్స్లో నివసిస్తున్న ఇతడు ఈనెల 1న ఉదయం 11గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరకపోవడంతో చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో మల్లేష్ ఫిర్యాదుతో దర్యాప్తు చేపడుతున్నట్లు, ఆచూకీ తెలిసిన వారు మీర్పేట్ పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని తెలిపారు.

## ట్విటర్ పోస్టుకి స్పందించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజ్ సాయివాల్మీకి నగర్ కాలనీ వాసులు సమస్యలను ట్విటర్ వేదికగా ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్కి ట్యాగ్ చేశారు. విషయం తెలుసుకున్న నాయకుడు హరీష్గౌడ్ చొరవతో కాలనీ వాసులు శనివారం ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ను కలిశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కమిషనర్కు ఫోన్ చేసి వీలైనంత త్వరగా వారి రోడ్డు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ట్వీట్ చేసిన రెండు రోజుల్లోనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్లామని తెలియజేస్తూ సమస్య తమ దృష్టికి సోషల్ మీడియా వేదిక ద్వారా వచ్చిన కూడా అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని ఆయన తెలిపారు. ఇది వరకే 100 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హరీష్గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ కరుణాకర్రెడ్డి, బాలాజీ, లోకేష్, రాజశేఖర్గౌడ్, సూర్యప్రకాష్, రాకేష్, అనిల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిన నాయకుడు మాజీ హోంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి



రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** పేద ప్రజల సంక్షేమానికి మాజీ హోంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఎనలేని సేవ చేశారని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు కె.విష్ణువర్ధన్రెడ్డి ఆధ్వర్యంలో ఆయన విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నిజాముద్దీన్, ముక్తార్ వరదాచార్యులు, ముత్యాలు, మల్లేష్, చిరంజీవి, సయ్యద్ సత్తార్ఖాన్, మహమూద్, విష్ణువర్ధన్, సయ్యద్ భాయ్, నర్సింహ్మా, మహేష్, శ్రీకాంత్రెడ్డి, సాయిగణేష్ముదిరాజ్, మైపాల్, సంతోష్, వీరేశ్, కార్తీక్, ప్రవీణ్, శ్రీశైలం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని

- భూములను కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలీ
- సిపిఎం ఆధ్వర్యంలో 'హెచ్ఎండీఏ' ఆఫీస్ ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి
- సిపిఎం రాష్ట్ర మిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా





**భువనగిరి, అక్టోబర్ 04(క్రైమ్ మిర్రర్):** రీజనల్ రింగ్ రోడ్డులో (ఆర్ఆర్ఆర్) భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, అలైన్మెంట్ ను మార్చాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని ఈ నెల 6న సిపిఎం ఆధ్వర్యంలో హైదరాబాదులోని హెచ్ఎండీఏ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న "ధర్నా" లో నిర్వాసితులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి భూములను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రైతులతో మాట్లాడకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో బస్వాపురం ప్రాజెక్టు, కాలువలకు, రోడ్లకు పెద్ద ఎత్తున రైతులు భూములు కోల్పోయారని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు ఒక రింగ్ రోడ్డు నుంచి ఇంకో రింగ్ రోడ్డు మధ్యన 40 కిలోమీటర్ల పరిధి ఉండాలని ఉన్న ఎందుకు దానిని అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంత్రుల, ఎమ్మెల్యేల, పెట్టుబడిదారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు కాపాడడానికి అలైన్మెంట్ మార్చారని విమర్శించారు. 100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని, రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ, తర్వాత దాన్ని మార్చి రెండోసారి ఆలైన్మెంట్, ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా ఎకరం రెండు, మూడెకరాలున్న చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా 2013 చట్టం ప్రకారం గ్రామ సభలు పెట్టాలని, భూమికి భూమి ఇవ్వాలనీ, మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలనే డిమాండ్స్ తో ఈనెల 6వ తేదీన నిర్వహిస్తున్న "ధర్నా" లో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ , మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, గ్రామ శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ , రైతులు కొండ పెద్ద వెంకటేష్, జక్కుల మల్లెశ్ , కొండ రమేష్, బబ్బురి రాజు, మాకోల్ల మాకోల్ల నర్సింహ, రాంపల్లి చంద్రయ్య, కొండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర.. ఇంద్రన్న

- ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి
- రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** రంగారెడ్డి జిల్లాలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు స్వర్గీయ మాజీ హెూంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. శనివారం ఇంద్రారెడ్డి 71 వ జయంతిని పురస్కరించుకొని డైరీ ఫార్మ్ చౌరస్తాలో సీనియర్ నాయకుడు కోలన్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి పాల్గొని ఇంద్రారెడ్డి చిత్ర పటానికి రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తరాలు మారినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత ఇంద్రారెడ్డికే దక్కుతుందన్నారు. పేదలకు అండగా నిలిచిన ఇంద్రారెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.ప్రజల కోసం తమ కుటుంబ తలుపులు తెరిచే ఉంటాయన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగి స్తామని స్పష్టం చేశారు. తుదిశ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన స్వర్గీయ ఇంద్రారెడ్డి ప్రజల మన సుల్లో ఎప్పటికీ అమరులే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మా రెడ్డి, మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, శాస్త్రీపురం డివిజన్ అధ్యక్షులు ముక్రం ఖాన్, జహీరుద్దీన్, జాలిగం చిత్తారి,నోముల రాము యాదవ్, అప్పారెడ్డి ముకేశ్, కొత్త రాజశేఖర్ రెడ్డి, రమేష్ చారి, జీవన్ దాస్, బద్దం శ్రీకాంత్ రెడ్డి, సూర్యం, దుర్గేష్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, రాజేష్ యాదవ్, పుప్పాల లక్ష్మణ్, శ్రీవర్ధన్ రెడ్డి, పచ్చ శ్రీనివాస్, నయీమ్, కొంపల్లి జగదీష్ నేత, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ం

# ఎంజీఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బుర్ల రామకృష్ణకు డాక్టరేట్



**గండిపేట(క్రైం మిర్రర్):** మహాత్మాగాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న బుర్ల రామకృష్ణాకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ను ప్రధానం చేసింది. బయోగ్యాస్, కాటన్ సీడ్ ఆయిల్, డైథైల్ ఈథర్ మిశ్రమంతో ఎల్హెచ్ఆర్ సీఆర్డీఐ ఇంజిన్పై పని తీరు, ఉద్గార లక్షణాల ప్రయోగాత్మక పరిశోధనపై ఉస్మానియా విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో సీనియర్ ప్రొఫెసర్ పి.ఉషాశ్రీ పర్యవేక్షణలో పరిశోధన చేసి థీసీస్ను సమర్పించినందుకు బుర్ల రామకృష్ణకి ఈ డాక్టరేట్ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంజీఐటీ అధ్యాపకులు, ప్రిన్సిపల్ ఆయనను అభినందించారు.

# ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది

**భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 04 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బట్టిగూడెం, బత్తినపల్లి మరియు రామచంద్రాపురం గ్రామాలను భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ సందర్శించారు. సీఆర్పీఎఫ్ 141 బి ఎన్ కంపెనీ కమాండర్ సెబాస్టియన్, చర్ల సీఐ రాజు వర్మ మరియు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి ఈ మూడు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 120 కుటుంబాలను సందర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ మూడు గ్రామాల ప్రజలకు నేస్టిల్ కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నేస్టిల్ కంపెనీ వారికి ఈ సందర్బంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 4:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి పార్టీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. మిర్యాలగూడ రెడ్డికాలనీలో జరిగిన బీఆర్ఎస్ మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త విభేదాలు పక్కన పెట్టి ఏకతాటిపై కృషి చేయాలని సూచించారు. “స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అందుకే ప్రతి కార్యకర్త సమష్టిగా శ్రమించాలి,” అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వృద్ధులు, పేదల ఆశలు తీరచేయలేకపోయిందని విమర్శించారు. యూరియా కొరత, రుణమాఫీ అమలు లోపం, పెన్షన్ల పెంపు లేమి కారణంగా ప్రజల్లో విస్తృత అసంతృప్తి నెలకొన్నదని తెలిపారు.“ప్రజలు కాంగ్రెస్పై విసుగు చెందారు. కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్నే తిరిగి అధికారంలోకి తేవాలని ప్రజలు కోరుకుంటున్నారు,” అని భాస్కర్ రావు స్పష్టం చేశారు.కార్యక్రమంలో తిప్పన విజయసింహారెడ్డి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, మట్టపల్లి సైదులు, వెంకటరమణ చౌదరి, పేలపోలు తిరుపతమ్మ, అమరావతి సైదులు, నరసింహారెడ్డి,బిక్షం, లలిత,రవీందర్, శంకర్ నాయక్, సైదా నాయక్, సూర్యానాయక్ వెంకట్రాం, మాంజానాయక్ రమణ, ధర్మానాయక్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, పులి జగదీష్, మాజీ ఎంపీటీసీలు, మాజీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో యువతి ఆత్మహత్య..

హైదరాబాద్ : అనుమానాస్పదస్థితిలో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన రాజేంద్ర నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హైదర్‌గూడ ప్రాంతానికి చెందిన రమేశ్ కుమార్తె ఇషిక(29) ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లి అక్కడే ఓ ప్రముఖ సంస్థలో ఉద్యోగం చేస్తుంది. అయితే ఈ ఏడాది జూన్ చివరి వారంలో ఆమె హైదరాబాద్ నగరానికి చేరుకుంది. వర్క్ ఫ్రం హెూం విధానంలో పని చేస్తుంది. అయితే బుధవారం మధ్యాహ్నం ఇషిక తన గదిలో నుంచి బయటకు రాలేదు. దీంతో అప్రమత్తమైన తల్లి రాత్రి 7 గంటల సమయంలో బెడ్ రూమ్ వద్దకు వెళ్లి చూడగా, ఉరేసుకుని కనిపించింది. తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## పెట్రోల్ లేదా డీజిల్ కొనుగోలు చేయండి....

**లక్కీడ్రా గెలుపొందండి....**



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీ లో అంగడిపేటకు వెళ్లే మార్గంలోని హెచ్ పి సిఎల్ కంపెనీ అవుట్లెట్ పెట్రోల్ బంకులో పెట్రోల్ లేదా డీజిల్ కొట్టించుకునే వినియోదారులకు లక్కీ డ్రా ఏర్పాటు చేసినట్లు మేనేజింగ్ పార్ట్నర్ శిరంశెట్టి శ్రీధర్ బాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పెట్రోల్ 250 కి పైగా డీజిల్ 500 కి పైగా కొనుగోలు చేసిన వారికి లక్కీ డ్రాలో పేరు నమోదు చేయటం జరుగుతుందన్నారు. దీపావళి మహా లక్ష్మి రోజున లక్కీ డ్రా తీయబడుతుందని... అందులో గెలుపొందిన 15 మందికి వెండి నాణాలు, మరో 15 మందికి ప్రత్యేక బహుమతులు అందజేయబడుతుందని తెలిపారు. ఇప్పటికే లక్కీ డ్రాకు వినియోగదారి నుంచి అనూహ్య స్పందన వస్తోందని వెల్లడించారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట

**పీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** ప్రజాస్వామ్యంలో ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని బలమైన సమాజ నిర్మాణానికి దోహద పడుతుందన్న ఉద్దేశ్యంతో రెండు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో కోట్లాది మంది పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్షగా నిలుస్తుందని పీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ లోని సాయినగర్ ప్రాంతానికి చెందిన పాలడుగు వెంకటకృష్ణ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలుసుకుని పీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకురాగా అయన వెంటనే వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని తక్షణమే స్పందించి సదరు వ్యక్తికి ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.8,80 వేల చెక్కును బండి రమేష్ వారి స్వగృహానికి స్థానిక నాయకులు కార్యకర్తలతో చేరుకుని వారికి ఆ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సహాయం పథకం గురించి తెలుసుకున్న బాలానగర్ డివిజన్ టిడిపి పార్టీ అధ్యక్షులు హరిచంద్ స్వయంగా కార్యక్రమానికి హాజరై ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీఠ వేస్తూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న చర్యలును కొనియాడారు. అలాగే ఇలాంటి కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అన్ని పార్టీల నాయకులు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి టిడిపి నాయకుడు చిలుకూరి హరిచంద్, వినాయక నగర్ అధ్యక్షుడు సిద్దేశ్వర్, మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, రామ్మోహన్ రావు, భరత్, ఆకుల నరేందర్, మహేందర్, రేణుక, సాయి భారతి స్థానిక నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.





## ముగిసిన తంగెళ్లపల్లి టిపిఎల్ సీజన్ 10 క్రికెట్ టోర్నమెంట్‌లి

**మొదటి బహుమతి 15000,రెండవ బహుమతి 10000, అందజేత,,,!**

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం తంగేళ్ల పల్లి గ్రామంలో గత 4 రోజులు గా తంగెళ్లపల్లి టిపిఎల్ సీజన్ 10 క్రికెట్ టోర్నమెంట్ ఎంతో ఉత్సాహంగా కోన సాగింది. శనివారం ఫైనల్ మ్యాచ్ ఎంతో ఉత్సాహంగా ముగియగా. ఫైనల్ మ్యాచ్ ఆర్సిబి జట్టుతో గుజరాత్ జట్టు తలపడగా ఆర్సిబి జట్టు విజేతగా నిలిచింది. ముంగింపు కార్యక్రమం లో పాల్గొన్న క్రీడాకారులు గ్రామ యువకులు , విజేతగా ఆర్ సి బి జట్టు,రన్నర్ గుజరాత్ టైటాన్స్ నిలిచాయి.మొదటి బహుమతి 15,000 వేలు కొందుర్గ్ మాజీ-జడ్పీటిసీ తనయుడు రామకృష్ణ,రెండవ బహుమతి 10,000 వేలు మాజీ సర్పంచి బి.గోవర్ధన్ గౌడ్,కప్పుల స్పాన్సర్ మాజీ డిప్యూటీ సర్పంచి టి సతిష్ ,చంద్ర కుమార్డీ డీజే స్పాన్సర్ చెక్కల శ్రీశైలం (ఐ న్యూస్),అన్నదాత పసుపుల శేకర్ టెంట్ దాత నగేశ్ ముంగింపు కార్యక్రమానికి వచ్చిన పెద్దలను ,దాతలను క్రిడాకారులు సన్మానించారు.క్రిడాకారులు మాట్లడుతూ.. తంగెళ్లపల్లి మిని గ్రౌండ్ ఒక క్రికెట్ గ్రౌండ్ సమకూర్చలని కొరారు ఈ కార్యక్రమంలో కొందుర్గ్ జడ్పీటిసీ తనయుండు రామకృష్ణ మాజీ సర్పంచ్ బి గోవర్ధన్ గౌడ్ , చెక్కలి శ్రీశైలం,సతీష్ చంద్ర కుమార్ బాలరాజ్ గౌడ్,పట్లోళ్ల రామచంద్రా రెడ్డి (అయ్యప్ప ట్రేడర్స్) బి రాజేందర్ గౌడ్ పోట్ల పల్లి శ్రీను,అద్వకేట్ నర్సింహ,ప్రవీణ్,గ్రామ యువత,క్రీడాకారులు పాల్గొన్నారు,గెలిచిన క్రీడాకారులకు శుభకాంక్షలు తెలియజేశారు .